ఓటుకు వేళాయే..

- సర్వం సిద్ధం చేసిన అధికార యంత్రాంగం
- వనపర్తి జిల్లాలో 307 పోలింగ్ కేంద్రాలు, 32 రూట్లు
- జిల్లా ఎన్నికల అధికారి తేజస్‌నందలాల్ పవార్
- పోలింగ్ కేంద్రాలకు ఎన్నికల సామగ్రి తరలింపు

అలంపూర్ చౌరస్తాలోని డిస్ట్రిబ్యూషన్ కేంద్రంలో ఎన్నికల సామగ్రిని సరిచూసుకుంటున్న సిబ్బంది

వనపర్తి, మే 12 : పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా సోమవారం జరిగే పోలింగ్ ప్రక్రియకు అన్ని ఏర్పాట్లు సిద్ధం చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి తేజస్‌నందలాల్ పవార్ తెలిపారు. ఆదివారం చిట్యాల గోదాం సెంటర్‌లో ఎన్నికల నిర్వహణకు బయలుదేరిన పోలింగ్ సిబ్బంది, భద్రతా దళాల వాహనాలకు జిల్లా ఎన్నికల అధికారి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణకు కావాల్సిన అన్ని రకాల వసతులను సిబ్బందికి అందజేశామని, వాటితో కేటాయించిన పోలింగ్ బూత్‌లకు భద్రతా దళాలతో కలిసి బయలుదేరినట్లు తెలిపారు. ఉదయం నుంచి గోదాంలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ ఏర్పాట్లు సవ్యంగా సాగాయని తెలిపారు. అలాగే వనపర్తి నియోజకవర్గంలో మొత్తం 307పోలింగ్ కేంద్రాల్లో సోమవారం ఉదయం 7నుంచి సాయంత్రం 6 గంటల వరకు ప్రశాంతంగా పోలింగ్ నిర్వహించే విధంగా పోలింగ్ సిబ్బందిని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 307పోలింగ్ స్టేషన్‌లకు 32 రూట్లు, 16 కౌంటర్లు ఏర్పాటు చేసి డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌లో ఎన్నికల నిబంధనలకు అనుగుణంగా అన్ని మెటీరియల్, ఈవీఎంలు తీసుకొని కట్టుదిట్టమైన భద్రతా మధ్య రూట్ల వారీగా పంపించినట్లు తెలిపారు. సిబ్బంది ఎన్నికల నిబంధనలు తప్పకుండా పాటిస్తూ పారదర్శకంగా ఎన్నికలు నిర్వహించాలని ఆదేశిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. సాయంత్రం వరకు కేటాయించిన పోలింగ్ కేంద్రాలకు చేరుకొని అక్కడ రేపటి ఎన్నికల నిర్వహణకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేసుకొని ఉదయాన్నే 5.30గంటలకు మాక్ పోలింగ్ నిర్వహించి అన్ని క్లియర్ చేసిన అనంతరం ఉదయం 7గంటలకు పోలింగ్‌ను ప్రారంభించాలాని సూచించారు. పోలింగ్ కేంద్రాల్లో అవసరమైన మేరకు చలువ పందిళ్లను ఏర్పాటు చేశామన్నారు. ప్రతిఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని, ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా నిష్పక్షపాతంగా నచ్చిన వ్యక్తికి ధైర్యంగా ఓటు వేయాలని మీడియా ముఖంగా ప్రజలను కలెక్టర్ కోరారు.

డిస్ట్రిబ్యూషన్ సెంటర్ పరిశీలన

ఉండవెల్లి, మే 12: సోమవారం జరుగనున్న పార్లమెంట్ ఎన్నికలకు అధికారులు సర్వం సిద్ధం చేశారు. అలంపూర్ చౌరస్తా మార్కెట్ యార్డులోని ఆర్డీవో రాంచందర్ ఆధ్వర్యంలో 31కౌంటర్లు ద్వారా ఈవీఎంలు, వీవీ ప్యాట్స్, ఇతర ఎన్నికల సామగ్రి డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌ను కలెక్టర్ సంతోష్ ఆదివారం పరిశీలించారు. అలంపూర్ నియోజకవర్గంలో 291పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. 291పీవోలు, 291మంది ఏపీవోలు, 582మంది ఓపీవోలు, 236మంది సిబ్బందిని రిజర్వు ఉంచి, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో 54మంది మైక్రో అబ్జర్వర్లను నియమించినట్లు అధికారులు పేర్కొన్నారు. అలంపూర్ నియోజకవర్గంలో 31రూట్‌లను ఏర్పాటు చేసి ఒక్కో రూట్‌కు సెక్టార్ అధికారితో ఎన్నికల సిబ్బందిని ఏర్పాటు చేసి 31బస్సులు ఏర్పాటు చేసినట్లు అధికారులు పేర్కొన్నారు. ఈవీఎంలు, వీవీ ప్యాట్స్ ఇతర ఎన్నికల సామగ్రిని తీసుకొని అధికారులు ప్రత్యేక బస్సుల్లో ఆయా పోలింగ్ కేంద్రాలను చేరుకున్నారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా అధికారులు అప్రమత్తంగా వ్యవరిస్తూ ఏ సమస్య ఉన్న సంబంధింత అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. ప్రశాంత వాతావారణంలో ప్రతిఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకునేలా చూడాలని కలెక్టర్ అధికారులకు ఆదేశించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌రావు, ఆర్డీవో రాంచందర్, సెక్టోరియల్ అధికారులు పాల్గొన్నారు.

గద్వాల జిల్లా కేంద్రంలోని డిస్ట్రిబ్యూషన్ కేంద్రంలో ఎన్నికల సామగ్రిని పరిశీలిస్తున్న కలెక్టర్ సంతోష్

పార్లమెంట్ ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి

గద్వాల, మే 12 : నాగర్‌కర్నూల్ పార్లమెంట్ పరిధిలో జరిగే ఎన్నికలకు జోగుళాంబ గద్వాల జిల్లాలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని, 13న జరిగే ఎన్నికల్లో ప్రజలందరూ తప్పని సరిగా తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సంతోష్ విజ్ఞప్తి చేశారు. నాగర్‌కర్నూల్ పార్లమెంట్ ఎన్నికలను పురస్కరించుకొని పకడ్బందీగా అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు పోలింగ్ సమయం 6గంటల వరకు పొడిగించినట్లు తెలిపారు. జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ ఆదివారం గద్వాల, అలంపూర్ అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్లను పరిశీలించారు. గద్వాల అసెంబ్లీ సెగ్మెంట్(79) పరిధిలో పురుషులు 1,25,639మంది, మహిళలు 1,30,978మంది ఇతరులు 11 మంది మొత్తం 2,56,628 మంది ఓటర్లు ఉన్నారని తెలిపారు. గద్వాల అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో 303పోలింగ్ కేంద్రాలకు గానూ పీవోలు 303, ఏపీవోలు 303, ఓపీవోలు 606 మొత్తం 1,212 మంది ఎన్నికల సిబ్బందిని నియమించినట్లు తెలిపారు. వీరితో పాటు అదనంగా 244 మంది కేటాయించామన్నారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో 44మంది మైక్రో అబ్జర్వర్లను నియమించినట్లు తెలిపారు. గద్వాల సెగ్మెంట్‌లో 34 రూట్లను ఏర్పాటు చేసి ఒక్కో రూట్‌కు ఒక్కో సెక్టార్ అధికారిని నియమించామన్నారు. సిబ్బందిని తరలించుటకు 34 బస్సులు ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. అలంపూర్ నియోజకవర్గ (80)పరిధిలో పురుషులు 1,17,997, మహిళలు 1,21, 074, ఇతరులు 8 మొత్తం 2,39,079 మంది ఓటర్లు ఉన్నారన్నారు. అలంపూర్ ని యోజకవర్గంలో మొత్తం 2 91పోలింగ్ కేంద్రాలు ఉండగా పీవోలు 291, ఏపీవోలు 291,ఓపీవోలు 582 మంది రిజర్వ్‌లో 236 మందిని నియమించామన్నారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో 54 మంది మైక్రో అబ్జర్వర్లను నియమించామన్నారు. 31 రూట్లను ఏర్పాటు చేసి ఒక్కో రూట్‌కు ఒక్కో అధికారిని నియమించామన్నారు. పోలింగ్ సిబ్బందిని తరలించుటకు 31 బస్సులను ఏర్పాటు చేశామన్నారు. జిల్లాలోని అన్ని పోలింగ్ కేంద్రాలకు సిబ్బందిని సాయంత్రం ఆరు గంటల వరకు వారి పోలింగ్ కేంద్రాలకు చేరుకున్నారని తెలిపారు. పోలింగ్ సిబ్బందికి ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా డిస్ట్రిబ్యూషన్ సెంటర్ల వద్ద అన్ని వసతులు కల్పించినట్లు చెప్పారు.ఎండల దృష్ట్యా పోలింగ్ సిబ్బందికి అవసరమైన టెంట్లు, కూలర్లతోపాటు మెడికల్ కిట్స్, ఓఆర్ఎస్ ప్యాకెట్లు తదితర వసతులు కల్పించినట్లు కలెక్టర్ పేర్కొన్నారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించడానికి అన్ని శాఖలు సమన్వయంతో పని చేసేటట్లు అవగాహన కల్పించినట్లు తెలిపారు. ఓటు వేయడం అందరి బాధ్యతని జిల్లాలోని ప్రతి ఓటరు స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోవాలని కలెక్టర్ ఓటర్లను కోరారు.

లోక్‌సభ ఎన్నికలకు కట్టుదిట్టమైన భద్రత

- 1,200మంది సిబ్బందితో పటిష్ట బందోబస్తు
- జోగుళాంబ గద్వాల ఎస్పీ రితిరాజ్

మాట్లాడుతున్న ఎస్పీ రితిరాజ్

గద్వాల అర్బన్, మే 12 : లోక్‌సభ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఎస్పీ రితిరాజ్ ఆదివారం ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లాలో 1, 200 మంది పోలీస్ బలగాలతో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రతి మండలానికి ఇన్‌స్పెక్టర్ స్థాయి అధికారితో ప్రత్యేక పెట్రోలింగ్ పార్టీలు, 65 రూట్ మొబైల్స్, 25 క్విక్ రియాక్షన్ టీమ్స్, స్టేయికింగ్ ఫోర్స్, స్పెషల్ స్టేయికింగ్ టీమ్స్, అబ్జర్వేషన్ టీమ్స్‌లతో పకడ్బందీగా భద్రతా చర్యలు చేపట్టినట్లు తెలిపారు. జిల్లాలో మొత్తం పోలింగ్ స్టేషన్లు 594, సాధారణ పోలింగ్ స్టేషన్లు 435, క్రిటికల్ పోలింగ్ కేంద్రాలు 159 ఉన్నాయన్నారు. ఇప్పటివరకు రూ.1,56,76,860 నగదును స్వాధీనం చేసుకున్నామని, 5344.095 లీటర్ల మద్యాన్ని సీజ్ చేసినట్లు తెలిపారు. జిల్లాలో ఇప్పటి వరకు 390 మందిని బైండోవర్ చేశామన్నారు. గతంలో ఎలక్ట్రోరల్ నేరాలకు పాల్పడ్డ వ్యక్తులు, సహకరించిన వారిని, రౌడీ షీట్ కలిగిన వారిని కూడా బైండోవర్ చేశామన్నారు. ఇప్పటివరకు జిల్లాలో ఎన్నికల నియమావళి ఉల్లంఘన కేసులు 4 నమోదు చేశామన్నారు. ఇప్పటికే జిల్లాలో ఉన్న మొత్తం 53 ఆయుధాలు డిపాజిట్ చేసినట్లు తెలిపారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు ఎవరైనా పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

విధులు పక్కాగా నిర్వర్తించాలి

పోలింగ్ కేంద్రాల వద్ద పోలీసులు పకబ్బందీగా విధులు నిర్వర్తించాలని ఎస్పీ రితిరాజ్ సూచించారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని బీరెల్లి రోడ్డులో ఉన్న ప్రియదర్శిని మహిళా డిగ్రీ కాలేజీలో ఈవీఎం డిస్ట్రిబ్యూషన్ ప్రక్రియను ఎస్పీ పరిశీలించి మాట్లాడారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరుగకుండా అప్రమత్తంగా ఉండాలని సూ చించారు. పోలింగ్ కేంద్రంలోకి సెల్ ఫో న్లు, ఇతర ఎలక్ట్రానిక్ వస్తువులు, మండే వస్తువులు తీసుకరాకుండా క్షుణ్ణంగా తనిఖీ చేయాలన్నారు. పోలింగ్ కేంద్రంలోకి సాయంత్రం 6గంటల లోపే వచ్చిన వారికి పోలింగ్ అధికారి టోకెన్లు ఇస్తారని, వారిని మాత్రమే ఓటింగ్‌కు పంపాలని సూచించారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ గుణశేఖర్, డీఎస్పీలు సత్యనారాయణ, శ్రీధర్, సత్యన్న, సాయుధ దళ డీఎస్పీ నరేందర్‌రావు, పోలీస్ అధికారులు ఉన్నారు.

కేంద్రాల వద్ద బాధ్యతగా ఉండాలి

ఉండవెల్లి, మే 12: అలంపూర్ నియోజకవర్గంలోని 291పోలింగ్ కేంద్రాల వద్ద పోలీస్‌లు బాధ్యతతో విధులు నిర్వహించాలని ఎస్పీ రితిరాజ్ ఆదేశించారు. మండలంలోని అలంపూర్ చౌరస్తా ఏజీఆర్ ఫంక్షన్ హాల్‌లో ఆదివారం పోలీస్ సిబ్బందితో ఎన్నికల నిర్వహణపై ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడారు.

పోలింగ్ కేంద్రాల్లో నిరంతర విద్యుత్ సరఫరా

అయిజ విద్యుత్ సబ్ డివిజన్ పరిధిలోని పోలింగ్ కేంద్రాలకు నిరంతర విద్యుత్ సరఫరా చేసేందుకు చర్యలు తీసుకున్నట్లు ఏడీఈ గోవిందు తెలిపారు. ఆదివారం పట్టణంతోపాటు మండలంలోని పలు గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాల్లో విద్యుత్ సరఫరా పనితీరును ఆయన పరిశీలించారు. సోమవారం సాయంత్రం ఈవీఎంలు, వీవీ ప్యాట్లు, పోలింగ్ సిబ్బంది తరలివెళ్లే వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా ఏర్పాట్లు చేసినట్లు ఏడీఈ పేర్కొన్నారు. కార్యక్రమంలో లైన్ ఇన్‌స్పెక్టర్ సర్వోత్తమ్, సిబ్బంది పాల్గొన్నారు.

సీసీ కెమెరాలతో నిఘా..

సార్వత్రిక ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు ఎన్నికల సంఘం గట్టి చర్యలు తీసుకుంటున్నది. ప్రతి పోలింగ్ కేంద్రంలో సీసీ కెమెరాలతో ఏర్పాటు చేసి జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లోని కంట్రోల్ రూం, రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి కార్యాలయానికి అనుసంధానం చేశారు. సోమవారం జరిగే ఎన్నికల పోలింగ్ సరళి, పోలింగ్ కేంద్రాలకు చేసుకుంటున్న ఓటర్లు, సిబ్బంది పనితీరు తదితర అంశాలను ఎప్పటికప్పుడు పరిశీలించేందుకు ప్రత్యేకంగా సీసీ కెమెరాలతో పాటు వెబ్ కాస్టింగ్ చేస్తున్నారు.

పెబ్బేరు మండలంలో మహిళా ఓటర్లే అధికం

పెబ్బేరు, మే 12 : పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో పెబ్బేరు మండలంలో సోమవారం జరిగే పోలింగ్‌కు అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. మండలంలో మొత్తం 41,804 మంది ఓటర్లు ఉండగా ఇందులో 20,738 మంది పురుషులు కాగా, 21,066 మంది మహిళలున్నారు. పురుషులకంటే 328 మంది మహిళా ఓటర్లు ఎక్కువగా ఉన్నారు. మండలంలో మొత్తం 48పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. రామమ్మపేట గ్రామ పంచాయతీలో ఈ సారి కొత్తగా పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తాసీల్దార్ లక్ష్మి తెలిపారు. పోలింగ్ ప్రశాంతంగా నిర్వహించేందుకు పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు ఎస్సై హరిప్రసాదరెడ్డి చెప్పారు.

సార్వత్రిక ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి

మల్దకల్, మే 12 : పార్లమెంట్ ఎన్నికలకు గానూ మండలంలోని అన్ని గ్రామాల్లో ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఎంపీడీవో హరికృష్ణ తెలిపారు. మండలంలో మొత్తం 52 పోలింగ్ బూత్‌లు ఉన్నాయని, వాటిలో అన్ని మౌలిక వసతులు కల్పించామన్నారు. ముఖ్యంగా తాగు నీరు, విద్యుత్, ఫ్యాన్లు సమకూర్చామన్నారు. ఆదివారం జిల్లా కేంద్రం నుంచి పోలింగ్ స్టేషన్లకు పీవోలు, ఏపీవోలు, వివిధ అధికారులు, అలాగే బ్యాలెట్ బాక్స్‌లను కేంద్రాలకు తరలించినట్లు తెలిపారు. పోలీసు బందోబస్తు కూడా కొనసాగుతుందన్నారు.

పాన్‌గల్ మండలంలో..

పాన్‌గల్, మే 12 : పార్లమెంట్ ఎన్నికల నిర్వహణకు సర్వ సిద్ధం చేసినట్లు తాసీల్దార్ సుభాశ్‌నాయుడు తెలిపారు. మండలంలోని 28 గ్రామాల్లో 40,699 ఓటర్లకుగాను 44పోలింగ్ కేంద్రాల్లో 250 మంది సిబ్బందిని కేటాయించినట్లు తెలిపారు. సోమవారం ఉదయం 7నుంచి సాయంత్రం 6గంటల వరకు పోలింగ్ జరుగనున్నదని, ప్రతి ఒక్కరూ స్వేచ్ఛగా ఓటుహక్కును వినియోగించుకోవాలని కోరారు. మండలంలో 144 సెక్షన్ అమలులో ఉంటుందని, నలుగురు అంతకంటే ఎక్కువ మంది గుంపులుగా తిరుగొద్దని ఎస్సై వేణు తెలిపారు.

29 పోలింగ్ కేంద్రాల ఏర్పాటు

వీపనగండ్ల, మే 12 : ఏపీ ఎన్నికల్లో భాగంగా మండలంలో మొత్తం 29 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తాసీల్దార్ వరలక్ష్మి తెలిపారు. మండలంలో మొత్తం 23,938మంది ఓటర్లు ఉండగా.. పురుష ఓటర్లు 12057, మహిళా ఓటర్లు 11880, ఇతరులు ఒకరు ఉన్నట్లు తెలిపారు. ఉదయం 7నుంచి సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ నిర్వహించనున్నట్లు ఆమె తెలిపారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

పాన్‌గల్, మే 12: మండలంలోని దావాజీపల్లి గ్రామానికి చెందిన కోనేరు రామచంద్రయ్య(68) అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న డాక్టర్ పగిడాల శ్రీనివాస్‌రెడ్డి బాధిత కుటుంబాన్ని పరామర్శించి సంతాపం వ్యక్తం చేశారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

RECRUITMENT
★Pen, Pencil Company, Educated, Unemployed Girls/Boys, Male/Female, House Wife Earn 24500-64500 Packing Work at Home 9034548725, 9728230253
NT-3277

ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794

వనపర్తిలో సామగ్రితో బయలు దేరుతున్న సిబ్బందికి జెండా ఊపుతున్న కలెక్టర్ నందలాల్ పవార్

గద్వాల నుంచి సామగ్రిని తీసుకెళ్తున్న ఎన్నికల సిబ్బంది

అలంపూర్ చౌరస్తా నుంచి సామగ్రిని తీసుకెళ్తున్న ఎన్నికల సిబ్బంది

ప్రత్యేక అలంకరణలతో మోడల్, మహిళా పోలింగ్ కేంద్రాలు

వనపర్తి గ్రంథాలయంలో మోడల్ పోలింగ్ కేంద్రం

వనపర్తి, మే 12 : జిల్లాలోని పలు చోట్ల మోడల్, మహిళా పోలింగ్ కేంద్రాలను ప్రత్యేక అలంకరణలతో ఓటర్లకు స్వాగతం పలికే విధంగా ఏర్పాట్లు చేస్తున్నారు. జిల్లాలో 7 మోడల్ పోలింగ్ కేందాలు, మరో 5 మహిళా పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు.

మోడల్ పోలింగ్ కేంద్రాల వివరాలు

149 కేంద్రం అచ్యుతాపురంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, బుద్ధారం పీఎస్‌లో నెం.259, కేశంపేటలో ఎంపీపీఎస్‌లో 277 , కంచిరావు పల్లి ఎంపీపీఎస్‌లో 189, వెంకటపూర్ ఎంపీపీఎస్‌లో 231, వీరాయిపల్లి ఎంపీపీఎస్‌లో 68, ఖిల్లా ఘణపురం జెడ్పీఉన్నత పాఠశాలలో 29, వనపర్తిలోని రాజీవ్‌చౌక్‌లోని జిల్లా గ్రంథాలయ కార్యాలయంలో యూత్ పోలింగ్ స్టేషన్ 118, అలాగే బాలుర ప్రభుత్వ జూనియర్ కళాశాల 144సంఖ్య దివ్యాంగుల పోలింగ్ కేంద్రం ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు

ఐదు మహిళా పోలింగ్ కేంద్రాలు

వనపర్తి జిల్లా కేంద్రంలో మహిళల కోసం ప్రత్యేకంగా 5 పోలింగ్ కేంద్రాలను ప్రత్యేక అలంకరణతో ఏర్పాట్లు చేపట్టారు. అందులో 110 పోలింగ్ కేంద్రం హరిజన వాడ, 125 పోలింగ్ కేంద్రం కార్యనిర్వాహక సబ్ డివిజన్ ఇంజినీర్లు ఆఫీస్, 128 పోలింగ్ కేంద్రం మహిళా సమాఖ్య భవన్(ఫైర్ స్టేషన్ రోడ్డు)లో, 119 పోలింగ్ కేంద్రం జెడ్పీబాలిక ఉన్నత పాఠశాలలో, 138 పోలింగ్ కేంద్రం ఎంపీపీఎస్ కేడీఆర్‌నగర్‌లో ఏర్పాటు చేశారు.

ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి

మానవపాడు, మే 12: లోక్‌సభ ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి చేశారు. ఎన్నికల విధుల్లో పాల్గొనేందుకు వచ్చిన సిబ్బంది ఈవీఎంలను తీసుకొని వారికి కేటాయించిన వాహనాల్లో ఆయా కేంద్రాలకు తరలి వచ్చారు. కేంద్రాలకు చేరుకున్న సిబ్బంది ఓటింగ్‌కు అవసరమైన ఏర్పాట్లు చేసుకున్నారు. ఓటర్లకు అవసరమైన టెంట్లు, తాగు నీటి సౌకర్యం ఏర్పాటు చేశారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రం వద్ద బెలూన్లు కట్టి స్వాగత తోరణం ఏర్పాటు చేశారు.

మానవపాడులో ఏర్పాట చేసిన స్వాగత తోరణం

పోలింగ్ కేంద్రాలకు ఈవీఎంలు, వీవీప్యాట్ల తరలింపు

అయిజ, మే 12: పార్లమెంట్ ఎన్నికల నిర్వహణ కోసం పోలింగ్ సిబ్బంది అయిజ పట్టణంతోపాటు మండలంలోని పోలింగ్ కేంద్రాలకు ఈవీఎంలు, వీవీప్యాట్‌లతో ఆదివారం చేరుకున్నారు. మండలంలోని 80 పోలింగ్ కేంద్రాలకు పీవోలు, ఏపీవోలు, ఓపీవోలను నియమించగా, ప్రత్యేక వాహనాల్లో ఈవీఎంలు, వీవీప్యాట్లు, మెటీరియల్‌తో పోలింగ్ కేంద్రాలకు చేరుకున్నారు. అయిజతోపాటు మండలంలోని 80 పోలింగ్ కేంద్రాలకు సెక్టోరియల్ అధికారులు కేంద్ర పోలీస్ బలగాలతో ప్రత్యేక బస్సుల్లో పోలింగ్ కేంద్రాలకు చేరుకున్నారు. సోమవారం జరుగనున్న పోలింగ్ కోసం ముందస్తుగా పోలింగ్ కేంద్రాలకు తరలించినట్లు తాసీల్దార్ జ్యోతి తెలిపారు. ఆయా పోలింగ్ కేంద్రాలకు పోలీస్ బలగాలను ఎస్సై విజయ్ భాస్కర్ ఆధ్వర్యంలో పటిష్టమైన భద్రతా ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. 80 పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్‌తోపాటు సీసీ కెమెరాలతో నిఘా ఉంచారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా తగిన భద్రతా చర్యలు చేపట్టారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో అదనంగా కేంద్ర పోలీస్ బలగాలతోపాటు స్థానిక పోలీసులతో గట్టి బందోబస్త్ ఏర్పాటు చేశారు.

అయిజ పోలింగ్ కేంద్రం వద్ద పోలీస్ బలగాలు

గట్టు మండలంలో..

గట్టు, మే 12 : ఎన్నికలకు అధికారులు సర్వం సిద్ధం చేశారు. మండలంలో 47,194మంది ఓటర్లు ఉండగా అందులో పురుష ఓటర్లు 23,120మంది , మహిళా ఓటర్లు 24073మంది ఉన్నారు. ఒకరు ట్రాన్స్‌జెండర్ ఓటరుగా ఉన్నారు. మండలంలో ఏర్పాటుచేసిన మొత్తం 55 పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లు తమ ఓటుహక్కును వినియోగించుకోనున్నారు. ఆదివారం సాయంత్రం వరకే పోలింగ్ సిబ్బంది, పోలీసులు పోలింగ్ కేంద్రాలకు చేరుకున్నారు. గట్టులోని 102 పోలింగ్ కేంద్రాన్ని నమూనా పోలింగ్ కేంద్రంగా ఏర్పాటుచేశారు.

ధరూర్ మండలంలో..

ధరూరు, మే 12 : పార్లమెంట్ ఎన్నికలకు సంబంధించి సిబ్బంది ఎన్నికల సామగ్రితో పోలీస్ బందోబస్తు మధ్య పోలింగ్ బూత్‌లకు చేరుకున్నారు. వారిని వివిధ పార్టీల నాయకులు కలిసి పార్టీల తరపున ఎన్నికల ఏజెంట్‌లకు సంబంధించిన పత్రాలను అందజేశారు.

32 పోలింగ్ కేంద్రాలు

చిన్నంబావి, మే 12 : పార్లమెంట్ ఎన్నికల ఓటింగ్‌కు అన్ని ఏర్పాట్లు పూర్తిచేసినట్లు ఎన్నికల అధికారుల తెలిపారు. పోలింగ్ కేంద్రాలకు ఎన్నికల సిబ్బంది సామగ్రితో ఆదివారం సాయంత్రం వరకు చేరుకున్నారు. మండల కేంద్రంతో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లో ఏర్పాటు చేసిన 32 పోలింగ్ కేంద్రాల్లో 24,785 మంది ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. అదేవిధంగా మండలంలో నూతనంగా భీమ్లాతండాలో పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు. ఎన్నికల అధికారులు సామగ్రితో ప్రత్యేక బస్సులు, వాహనాల్లో గ్రామాలకు చేరుకొని ఓటింగ్ ప్రక్రియకు కావాల్సిన ఏర్పాట్లను చేసుకున్నారు.

ఆత్మకూరు మండలంలో..

ఆత్మకూరు, మే 12 : పార్లమెంట్ ఎన్నికలకు సర్వం సిద్ధమైనట్లు తాసీల్దార్ రాజు తెలిపారు. మండలం వ్యాప్తంగా 37పోలింగ్ స్టేషన్లలో అన్ని ఏర్పాట్లు పూర్తిచేసినట్లు తెలిపారు. మండలం మొత్తంగా 35,011 ఓటర్లు ఉండగా ఇందులో పురుషులు 15,338, స్త్రీలు 19,373 ఓటర్లు ఉన్నట్లు తెలిపారు. ఇప్పటికే బీఎల్‌వోల ద్వారా ఓటరు స్లిప్‌లను పంపిణీ చేసినట్లు పేర్కొన్నారు. మున్సిపాలిటీ కేంద్రంలో 12 పోలింగ్ స్టేషన్లను ఏర్పాటు చేసినట్లు కమిషనర్ నాగరాజు చెప్పారు. జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల, పాత మున్సిపాలిటీ కార్యాలయం, హరిజన్‌వాడ ప్రాథమికోన్నత పాఠశాల, జూనియర్ కళాశాలలో ఈ 12 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు.

అమరచింత మండలంలో..

అమరచింత, మే 12 : మండలకేంద్రంలోని నాలుగు పోలింగ్ కేంద్రాలతోపాటు వివిధ గ్రామాల్లో ఏర్పాటు చేసిన 24 పోలింగ్ కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లు చేసినట్లు తాసీల్దార్ షేక్‌చాంద్‌పాషా పేర్కొన్నారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మండలంలోని మొత్తం 23వేల పైచిలుకు మంది ఓటర్లు ఉన్నారని, మండల కేంద్రంలో జెడ్పీ ఉన్నత పాఠశాల, ఉర్దూమీడియం, డీఎంఆర్, బాలికల పాఠశాలలో నాలుగు పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయగా, మిగిలిన గ్రామాల్లో ఇరవై పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో ప్రిసైడింగ్ అధికారి, మరో ముగ్గురు అధికారులు, ఒక బీఎల్వో ఉంటారని తెలిపారు. ఆత్మకూర్ సీఐ శివశంకర్ ఆధ్వర్యంలో అమరచింత ఎస్సై సురేశ్ బందోబస్తు నిర్వహిస్తారని తాసీల్దార్ తెలిపారు.

పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాటు పూర్తి

గోపాల్‌పేట, మే 12: పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా గోపాల్‌పేట, రేవల్లి మండలాల్లోని ఆయా గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అధికారులు అన్ని ఏర్పాటు చేశారు. గోపాల్‌పేట మండలంలో 33, రేవల్లి మండలంలో 17 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. బ